నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | బుధవారం 25 సెప్టెంబర్ 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

ఎడ్లబండిపై వాగు దాటుతున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

ఆశ్రమ పాఠశాల రికార్డులను పరిశీస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

ఎడ్లబండిపై వాగు దాటి

● వెళ్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పీవో

● విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రశ్నలు ● జీసీసీ మేనేజర్‌కు నోటీసులు

వాంకిడి,సెప్టెంర్ 24 : ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా మంగళవారం ఎడ్లబండిపై వాగు దాటుకుంటూ వెళ్లి వెల్గి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనికీ చేశారు. అటెండెన్స్, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. ప్రతిరోజూ వంటగది, స్టోర్ రూమ్,మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. రోడ్డు, వంతెన నిర్మాణం వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ ఇంజినీరుకు ఆదేశాలిచ్చారు. కొన్ని రోజులుగా జీసీసీ నుంచి పౌష్టికాహారం అందించని మేనేజర్ భోజ్య నాయక్‌కు నోటీసులు జారీ చేశారు. 24 గంటల్లోగా సమాధానం ఇవ్వకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వ జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి కృష్ణ కుమార్

ప్రతి చినుకూ విలువైనదే

కేంద్ర జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి కృష్ణకుమార్

ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 24 : ప్రతి వర్షపు చినుకూ విలువైనదేనని కేంద్ర ప్రభుత్వ జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి కృష్ణకుమార్ అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, టెక్నికల్ అధికారి వెంకటగిరితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కృష్ణకు మార్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలా లను పరిరక్షించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలమ ట్టాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. చెక్ డ్యామ్‌ల నిర్మా ణాలతో పాటు ఉపాధి హామీ పథకం కింద పొలాలు, ప్రభుత్వ భూముల్లో చిన్న కుంటలు, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో కమ్యూనిటీ సోక్‌ఫీట్ల నిర్మాణాలు చేపట్టి భూగర్భ నీటిమట్టాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్షపు నీటిని సంరక్షించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధి కారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారం భిక్షపతి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమా దేవి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, మిషన్ భగీరథ ఈఈ. వెంకట పతి, నీటిపారుదల శాఖ ఈఈ. గుణవంత రావు, ప్రభాకర్, ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశ్వర్, విద్య, అటవీ శాఖ అధికారులు, జిల్లా వాటర్ షెడ్ ప్రాజెక్టు అధికారి ఆంజనే యులు పాల్గొన్నారు.

ఆ పర్మిషన్‌ల వెనక మతలబేమిటో!?

పైనల్ లే-అవుట్ అప్రూవల్ రాకముందే సీతారాంపల్లిలో భవన నిర్మాణాలు

● నిబంధనలు తుంగలో తొక్కిన నస్పూర్ మున్సిపల్ సిబ్బంది

● అనుమానాలకు తావిస్తున్న ఓ ఉన్నతాధికారి తీరు

● అక్రమ నిర్మాణాలున్నాయంటూ ఎన్‌వోసీ రిపోర్ట్‌లో పేర్కొన్న డీటీసీపీ కమిటీ

పైనల్ లే-అవుట్ అప్రూవల్ రాకుండానే లే-అవుట్‌లో నిర్మించిన జీ+1 భవనాలు

మంచిర్యాల, సెప్టెంబర్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పారదర్శంగా ముందుకెళ్లాల్సిన మున్సిపల్ అధికారులే నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. సామాన్యులు ఇళ్లుకట్టుకుంటే అది లేదు.. ఇది లేదు.. అంటూ కఠినంగా వ్యవహరిస్తుండగా, అదే పెద్దల విషయంలో మాత్రం రూల్స్ పక్కన పెట్టి అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు. చట్టం అందరికీ సమానమేనని.. తప్పు చేసిన వారెవరైనా వదిలిపెట్టబోమని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ప్రకటించిన విషయం విదితమే. కానీ.. అదే చట్టం కొందరికి కఠినంగా మారగా, మరికొందరికి చుట్టమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామా న్యులు, ప్రతిపక్ష పార్టీ నాయకుల విషయంలో 'రూల్ ఈజ్ రూల్' అంటూ వేదాలు వల్లిస్తున్న అధికారులే.. నిబంధనలు ఉల్లంఘించి మరీ అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఓ ఐదంతస్తుల భవనాన్ని కూల్చివేసి హడలెత్తించిన నస్పూర్ మున్సిపా లిటీ అధికారులే ఓ లే-అవుట్ విషయంలో మాత్రం నిబం ధనలు పాటించకపోవడం గమనార్హం.

నిబంధన ఏం చెబుతుంది. ఏం చేశారు

నస్పూర్ మున్సిపాలిటీ తీగలపాడు రెవెన్యూ విలేజ్ పరిధి లోని సీతారాంపల్లిలో సర్వే నంబర్లు 16, 38, 39లో డీటీ సీపీ లే-అవుట్ అప్రూవల్ కోసం కొందరు దరఖాస్తు చేసు కున్నారు. టెంటేటివ్ అప్రూవల్ రావడంతో లే-అవుట్ లను డెవలప్ చేశారు. కానీ ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ రాకుండానే నాలుగు ప్లాట్‌లలో భవన నిర్మాణాలు చేశారు. ఈ విషయమై లే-అవుట్ నిర్వాహకులను వివ రణ కోరితే డీటీసీపీ ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ రావాల్సి ఉందని చెప్పారు. భవన నిర్మాణాలకు మాత్రం మున్సిపా లిటీలో దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. కానీ టెంటే విల్ లే-అవుట్ పర్మిషన్ నిబంధనల ప్రకారం ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ రాకుండా నిర్మాణాలు చేయొద్దు కదా అని ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పకుండా బయట ఉన్నా మని.. తర్వాత మాట్లాడుతానని దాటవేశారు. దీనిపై మున్సిపాలిటీలో ఆరా తీస్తే.. టెంటేవిట్ లే-అవుట్ నిబం ధన-8ను తుంగలోకి తొక్కి పర్మిషన్ ఇచ్చినట్లు తెలిసింది. నిబంధన-8 ఏం చెబుతుందంటే ''మున్సిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్''కు లే-అవుట్‌లో మార్టిగేజ్ చేసిన ప్లాట్‌లలో కానీ, మిగిలిన ప్లాట్‌లలో కానీ ఫైనల్ లే-అ వుట్ అప్రూవల్ రాకుండా ఎలాంటి నిర్మాణాలకు అనుమ తులు ఇవ్వకూడదు. కానీ ఇక్కడ మాత్రం ఫైనల్ లే-అ వుట్ అప్రూవల్ లేకుండానే 4 బిల్డింగ్‌లకు ఈ ఏడాది ఏప్రి ల్‌లో పర్మిషన్ ఇచ్చారు.

8. The Municipality/ Municipal Corporation shall not approve and release any building permission or allow any developments in the area under mortgage to Municipality/Municipal Corporation in particular, and in other plots of the layout in general until and unless the layout owner / developer completes the developmental works and then gets released the mortgaged land from Municipality/ Municipal Corporation and release of final

ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ లేకుండా పర్మిషన్లు ఇవ్వొదని చెబుతున్న టెంటేటివ్ లే-అవుట్ పర్మిషన్‌లోని 9వ నిబంధన

రిజెక్ట్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

టెంటేటివ్ అప్రూవల్ వచ్చిన లే-అవుట్‌లో ప్లాట్లు కొను గోలు చేసిన కొందరు జీ+1 భవన నిర్మాణాల కోసం మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ రాకుండా పర్మిషన్ ఇవ్వడం కుదరదని వాటిని రిజెక్ట్ చేశామని, టౌన్ ప్లానింగ్ అధికా రులు చెబుతున్నారు. కానీ తమ ప్రమేయం లేకుండానే కమిషనర్ తిరిగి ఆ బిల్డింగ్‌లకు పర్మిషన్ ఇచ్చారని చెబు తున్నారు. ఇదేలా సాధ్యమైందని మున్సిపల్ కమిషనర్ సతీశ్‌ను సోమవారం వివరణ కోరగా.. రేపు మా టౌన్ ప్లానింగ్ అధికారి వచ్చాక కలవండి వివరంగా చెబుతారని తెలిపారు. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు, ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ రాకుండానే వాటికి పర్మిషన్ ఇచ్చి నట్లు తెలిసింది అని అడగ్గా.. అది ఎక్కడి లే-అవుట్.. నాకు అవగాహన లేదని, మా టీపీవో వచ్చాక చూసి చెబు తారని దాటవేశారు. మీరే పర్మిషన్ ఇచ్చారంట సార్.. మీకు తెలియదా అంటే ఏమున్నా మా టౌన్‌ప్లానింగ్ అధి కారి వచ్చాకే చెబుతామని, రేపు రమన్ని చెప్పారు. మంగ శవారం మరోసారి వెళ్లగా టౌన్‌ప్లానింగ్ అధికారి విధులకు రాలేదు. వారంలో మూడు రోజులు ఇక్కడ, మరో మూడు రోజులు వేరే జిల్లాలో ఆయన పని చేస్తారని.. ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదని మున్సిపల్ సిబ్బంది చెప్పారు. ఈ విషయంపై కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లేం దుకు ప్రయత్నం చేయగా ఆయన ఫోన్ కలవలేదు.

అక్రమ నిర్మాణాలున్నా.. ఫైనల్ లే-అవుట్ అప్రూవల్

మున్సిపల్ అధికారుల బాగోతం పక్కన పెడితే.. నిబంధ నలు ఉల్లంఘించి, అక్రమ నిర్మాణాలు చేసినా దానికి జిల్లా ఉన్నతాధికారి ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ ఇవ్వడం గమనార్హం. డీటీసీపీ కమిటీ పరిశీలనలో రెండు శాఖల ఉన్నతాధికారులు ఇక్కడ అక్రమ నిర్మాణాలున్నట్లు తమ ఎన్‌వోసీలో క్లీయర్‌గా పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి తమ ఎన్‌వోసీల్లో ఈ విషయాన్ని క్లీయర్‌గా మెన్షన్ చేశారు. కానీ ఇవేవి పరి గణలోకి తీసుకుండా జిల్లా ఉన్నతాధికారి ఫైనల్ లే-అ వుట్ అప్రూవల్‌కు సిఫార్సు చేయడం అనేక అనుమానా లకు తావిస్తున్నది. ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ లేకుండా మున్సిపల్ కమిషనర్ బిల్డింగ్‌లకు పర్మిషన్ ఇస్తారు. నిబం ధనలు ఉల్లంఘించిన వారికి ఉన్నతాధికారులు ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ ఇస్తారు. ఇదెక్కడి చోద్యం అంటూ స్థాని కులు వాపోతున్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన లే-అవుట్‌పై చర్యలు..?

సొంత స్థలాల్లో మా కష్టార్జితంతో కట్టుకున్న ఇళ్లకు నోటీ సులు ఇచ్చిన అధికారులు ఈ లే-అవుట్ విషయంలో నిబంధనలు ఎందుకు పాటించలేదని పలువురు ప్రశ్నిస్తు న్నారు. ఫైనల్ లే అవుట్ అప్రూవల్ ఈ ఏడాది ఆగస్టులో వస్తే, బిల్డింగ్‌లకు ఏప్రిల్‌లో ఎలా పర్మిషన్ ఇచ్చారు. ఫైనల్ లే-అవుట్ అప్రూవల్ లేకుండా ఈ ఏడాది ఏప్రి ల్‌లో బిల్డింగ్‌లకు పర్మిషన్ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకుంటారా.. లేకపోతే అధికారులు నిబంధ నలు పాటించకున్నా పర్లేదని వదిలేస్తారా అనేది తేలాల్సి ఉంది. టెంటేటివ్ లే-అవుట్ రూల్స్ పాటించకుండా వాయిలేషనే చేసినందుకు తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 సెక్షన్ 172(15)ను అనుసరించి లే-అవుట్‌కు ఇచ్చిన పర్మిషన్లు రద్దు చేయాలని స్థానికులు కోరుతు న్నారు. నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్న అధికారులు టెంటేటివ్ లే-అవుట్ రూల్స్‌ను ఉల్లంఘిం చిన మున్సిపల్ అధికారులతో పాటు లే-అవుట్ నిర్వాహ కులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, జిలా ఉన్నతాధికారులు ఈ విషయంలో ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

కొనసాగుతున్న కుమ్మరికుంట శిఖం సర్వే

కుమ్మరి కుంటను సర్వే చేస్తున్న అధికారులు

చెన్నూర్, సెప్టెంబర్ 24 : పట్టణ నడిబొడ్డున ఉన్న కుమ్మర కుంట శిఖం భూమి నిర్ధారణ కోసం అధికారులు నిర్వహిస్తున్న సర్వే మంగ శవారం రెండో కొనసాగింది. చెరువు శిఖం సర్వే నంబర్ 971లో 16.24ఎకరాలు ఉం డాల్సి ఉండగా, కొన్నేళ్లుగా ఆక్రమణకు గురి కావడంతో విస్తీర్ణం తగ్గుతూ వచ్చింది. కలెక్ట ర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు సోమవారం సర్వేను ప్రారంభించారు. సర్వేయర్ అశోక్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంజిత్, నీటిపారుదలశాఖ ఏఈఈ తిరుపతి సంయుక్తంగా సర్వే చేస్తున్నారు, రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు వారు తెలిపారు. కాగా, అధికారులు సర్వే నిర్వహిస్తుండడంతో చెరువు శిఖాన్ని ఆనుకొని గృహాలను నిర్మించుకున్న వారు ఆందోళన చెందుతున్నారు.

33 శాతం వాటా చెల్లించాల్సిందే

● బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకుల డిమాండ్ ● నస్పూర్ కాలనీలోని జాతీయ రహదారిపై కార్మికులతో కలిసి రాస్తారోకో

● కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు ● మందమర్రిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నస్పూర్‌లో ఎన్‌హెచ్‌పై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

సీసీసీ నస్పూర్/మందమర్రి, సెప్టెంబర్ 24 : సింగరేణి సంస్థలో నికర లాభాలపై 33 శాతం వాటా చెల్లిం చాల్సిందేనని, లేదంటే పోరాటం తప్పదని టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, బీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం నస్పూర్‌కాలనీలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులతో కలిసి రాస్తారోకో చేశారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన రూ.2222 కోట్ల లాభాల నుంచి అప్పటి సీఎం కేసీఆర్ 32 శాతం వాటా ప్రకటించి, దాదాపు రూ. 710 కోట్లు అందించారని గుర్తు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి రూ.4701 కోట్ల లాభాలు వచ్చినట్లు యాజమాన్యం ప్రకటించిందని, ఇందులో కార్మికులకు 33 శాతం వాటా చెల్లిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. లాభాల వాటా విషయంలో సింగరేణి కార్మికులకు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, సీఎం కేసీఆర్ ఉంటే తమకు ఎక్కువ శాతం లాభాల వాటా వచ్చేదని గుర్తుచేసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి పెద్ద మొత్తంలో లాభాలు తీసుకువస్తే చివరికి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. 33 శాతం వాటాను పంచేదాకా దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సింగరేణి ఏరియాల్లో ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కార్మికులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే వారికి తీరని అన్యాయం చేశారని, వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, నాయకులు గోపియా నాయక్, సాదుల భాస్కర్, గడ్డం సుధాకర్, జాడి భానుచందర్, బండారు తిరుపతి, తిరుమల్‌రావు, అడ్లకొండ రవిగౌడ్, కుర్మిళ్ల మోహన్, కురుమ వికాస్, బిరుదు శ్రీనివాస్, దుర్గం రవి, బత్తుల రాజేశం, మారం శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సల్మాన్, తిరుపతిరెడ్డి, నరేశ్, చిప్ప రమేశ్, కిషోర్, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మందమర్రి మార్కెట్ చౌరస్తాలో మంగళవారం టీబీజీకేఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాల నుంచి 33 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఅ విషయంలో కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని, సింగరేణిని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు రవీందర్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, పిట్ కార్యదర్శులు,నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మహిళ లకు రక్షణ కరువైంది

● జైనూర్ ఘటనలో ఆదివాసీ బిడ్డకు న్యాయం చేయాలి ● ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ టౌన్, సెప్టెం బర్ 24 : కాంగ్రెస్ పాల నలో మహిళలకు రక్షణ కరువైందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో విలేకరుల సమావే శంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకూ మహిళలపై అఘాయి త్యాలు పెరిగిపోతున్నాయని, మహిళల రక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణమని ఆవే దన వ్యక్తం చేశారు. ఇటీవల జైనూర్ మండల కేంద్రంలో ఆది వాసీ మహిళపై దాడి చేసిన నిందితుడిపై ఇప్పటికీ తగిన శిక్ష విధించలేదని మండిపడ్డారు. తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. జైనూర్ ఘటనలో ఏర్పాటు చేసిన చర్చలకు స్థానిక ఎమ్మెల్యే, ఆదివాసీ మహిళనైన తనను పిల వలేదని, ఇది జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు న్యాయం కాద న్నారు. ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందుతున్న బాధిత మహిళకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని, రూ 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో 1/70 యాక్టు, చట్టా లను పకడ్బందీగా అమలు చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. జైనూరులో 144 సెక్షన్ అమలులో ఉన్నందున నిరుపేదలు పనిచేసుకో లేకపోయారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేల చొప్పున అందించి ఆదుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ మాజీ సర్పంచు మర్సుకోల సరస్వతి, తుడుం దెబ్బ అధ్యక్షుడు బుర్స పోచయ్య, కుమ్రం భీం మనుమడు సోనేరావు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల విద్యార్థులకు నాణ్య మైన విద్యనందించాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి మెడికల్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సతీశ్‌తో మాట్లా డుతూ కళాశాలలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ సర్కారు జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రొఫెసర్ల నియామకానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సర్కారు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య, పార్టీ జిల్లా నాయకురాలు సరస్వతి పాల్గొన్నారు.

పీఎస్సార్.. పోటీకి దిగుదామా?

● నీకు రెండు లక్షల మెజార్టీ వస్తే రాజకీయాలను వదిలేస్త ● మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సవాల్ ● మంచిర్యాలను మాఫియాకు అడ్డాగా మార్చింది మీరు కాదా అంటూ ఫైర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 24 : 'వచ్చే ఎన్నికల్లో రెండు లక్షల మెజార్టీతో గెలుస్తానని ఎమ్మెల్యే పీఎ స్సార్ అంటున్నడు. అప్పటి దాకా ఎందుకు.. ఇప్పుడే రాజీనామా చేసి రా.. పోటీకి దిగుదాం. ఒక వేళ అంత మెజార్టీ వస్తే మేము రాజకీయాలను వది లేస్తం' అంటూ మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, ఆ యన తనయుడు, బీఆర్ఎస్ నాయకుడు విజిత్‌రా వు సవాల్ విసిరారు. మంగళవారం మంచిర్యాల లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దివాకర్‌రావు మాట్లాడుతూ అధికా రంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే మంచిర్యాల ప ట్టణాన్ని మాఫియాలకు అడ్డాగా మార్చారని, ఇక్క డ జరుగుతున్న దాడులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వారు కోరారు. ఎమ్మెల్యే పీఎస్సార్ తప్పుడు ఆరోపణలు చేసి తమపై బురదజల్లే ప్రయ త్నం చేస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని తెలిపారు. ఎమ్మెల్యేను హత్య చేయించడానికి తాము సుపారీ ఇచ్చినట్లు చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. అవి పూ ర్తిగా సత్యదూరమైన వ్యాఖ్యలని, ఇందులో ఎలాం టి వాస్తవం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ నాయ కులపై కబ్జాదారులని ఎమ్మెల్యే ఆరోపణలు చేశార ని, అయితే అతను ఆరోపించిన వాళ్లంతా ప్రస్తుతం ఆయన దగ్గరే ఉన్నారని, ఇప్పుడు కబ్జాల విషయం మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఆయన మిత్రుడైన ఓ వ్యాపారికోసం మార్కెట్‌లో చిరువ్యాపారులను దూరంగా తరలించి వారి పొట్టకొడుతున్నారని ఆరోపించారు. గడప రాకేశ్, బేర సత్యనారాయణపై కేసులు పెట్టే విషయంలో పోలీసులు అనుసరించిన తీరు అత్యంత దారుణంగా ఉందని, తాము ఫిర్యా దు చేస్తే వారి పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాల న్నారు. అసత్య ఆరోపణలు చేసి తప్పుడు కేసులు పెట్టే దిశగా కట్టుకథలు అల్లుతున్నారని, ప్రజలకు నిజానిజాలు చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నా రు. గంజాయి, తాగుడు, పేక ఆటలవంటి వాటికి తాము వ్యతిరేకమని, అలాంటి అలవాట్లు ఉండ కూడదని ఎందరో కార్యకర్తలకు హితబోధ చేశానని గుర్తుకు చేశారు. గంజాయి విషయంలో కట్టు కథ లు అల్లి తమపై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తు న్నారని మండిపడ్డారు. వందలాది మంది పీఎ స్సార్ బాధితులు హైదరాబాద్‌లోని కాప్రాలో సీ ఎం, డిప్యూటీ సీఎం ఎదుట ఆందోళనలు చేశారని, ఎంతోమంది భూములు ఆక్రమించుకున్న ఆయ నకు ఆక్రమణల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. టీబీజీకేఎస్ నాయకుడు అన్నయ్య భ వనం కూల్చివేత సరైంది కాదని, ప్రభుత్వం ప్రత్యా మ్నాయంగా ఆలోచన చేయాల్సిందన్నారు. కానీ ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే కూల్చారని, కూలగొట్టే ముందు కనీసం వారికి సమాచారం ఇవ్వలేదని, అందరినీ పోలీస్ స్టేషన్‌లో పెట్టారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ప్రతీరిటైర్డ్ కార్మికునికి రెండు గుంటల స్థలం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నిం చారు. ఏసీసీ దగ్గర 57 ఎకరాలు తనపై ఉందని ఆ రోపణ చేశాడని, తనకు సంబంధం లేదని సీసీఎల్ ఏకు నేనే దరఖాస్తు ఇచ్చానన్నారు. 'ఇప్పుడు నీ చే తిలోనే ప్రభుత్వం ఉంది, అధికార యంత్రాంగం నీ చేతిలోనే ఉంది, 57 ఎకరాలు బయటకు తీయా లి. మున్సిపల్ నిధులతో జంక్షన్‌లు అభివృద్ధి చేస్తే దానిని విమర్శించారు. బైపాస్‌రోడ్డును నిర్మిస్తే విమ ర్శించారు. ఇపుడు ఇవి ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయి. అండర్‌బ్రిడ్జి వల్ల టూటౌన్ ఎంతో అభివృద్ధి చెందుతోంది' అని అన్నారు. తెలంగాణకే గుండెకాయలాంటిది ఎల్లంపల్లి ప్రాజెక్టు అని, దీని ని తాను మంజూరు చేయించానని, ఈ ప్రాజెక్టే లే కుంటే సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరు ఎక్క డిదని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ, 400 బెడ్స్ హాస్పిటల్ తానే మంజూరు చేయించానన్నారు. 57 ఏళ్లకింద కట్టిన జీజీహెచ్‌ను మెడికల్ కాలేజీ ఆస్ప త్రిలోకే తరలిస్తారని, ఎంసీహెచ్‌కూడా మెడికల్ కా లేజీ హాస్పిటల్‌లోకే వస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లు నిర్మించారని, మరి మంచిర్యాలలో ఉండవద్దా అని ప్రశ్నించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఐటీఐ లో, నస్పూరులో నిర్మిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఇప్ప టి వరకు ఆ దిశగా ప్రయత్నించలేదని ఎద్దేవా చేశా రు. హాజీపూర్ హన్మంతరావు దగ్గర 1400 గజాల భూమిని రూ. 10లక్షలు ఇచ్చి తీసుకున్నాడని, 500 గజాల ప్రభుత్వ భూమి ఇప్పిస్తానని నమ్మిం చాడని, ఇతను చేస